# రాధాగోపాలం

"ఏడ్డెం" అన్నాడు దీక్షితులు.

"తెడ్డెం" అన్నాడు శాస్త్రులు.

"కూడదు." అన్నాడు దీక్షితులు.

"జరిగితీరాలి" అన్నాడు శాస్త్రులు.

"నా కెలా ముఖం చూడంది ఎలా చూస్తాడయ్యా—నీ పిచ్చిగాని. దేనికన్నా ఒక కట్టుబాటు ఉండాలిగా. వీల్లేదు. శాస్త్రం ఒప్పుకోదు. అబ్బాయి పిల్లవాణ్ణి చూడటం భారపాలనుండే" అని తేల్చిచెప్పాడు దీక్షితులు.

"ఎంత శాస్త్రమయినా అన్నీ శాస్త్ర ప్రకారమే జరుగుతున్నాయంటారా! కాలాన్నిబట్టి శాస్త్రాన్నీ మార్చాలి—పోనీ ఇందులో శాస్త్రాన్ని ఎదిరించిందేముంది! పిల్లవాడి జన్మనక్షత్రం మంచిది. శాంతి లేదు. ఇహ నాకెగోడవ అక్కరలేదంటాను. ..అదీకాక అతడు అనుకోకుండా ముందర వచ్చాడాయెను. మూడురోజులు ఆగమంటే అతడికిమాత్రం ఎలాఉంటుంది! కన్నతండ్రి గదా." అన్నాడు, ఇప్పటివాళ్ళ మనస్తత్వాల్ని బాగా అర్థం చేసుకున్న శాస్త్రులు.

తలుపుసందునుంచి శాస్త్రులు ఆఖరుమాట విన్న గోపాలరావు చిక్కమొహం వేశాడు. "కన్నతండ్రి" మనసు అర్థంచేసుకోలేక ఈ అడ్డంకులు పెట్టే దీక్షితులు గొంతుక నులిమేద్దామన్నంత కోపం వచ్చింది.

"వచ్చి గంటయిందో లేదో ప్రతివాళ్ళకూ ఇదొక ఆటైపోయింది. ముందే ఎందుకు వచ్చావు అని అడగటమే. ఆఖరుకు రాధ కూడాను." అనుకున్నాడు.

రాధవచ్చి కాఫీగ్లాసు టేబిలు మీద ఉంచింది.

"కూడదన్నారు దీక్షితులుగారు," అంది.

"శాస్త్రులకి జై," అన్నాడు గోపాలం.

"మీ మాటే మీకు గాని ఒకళ్ళు చెబితే వినరు." అంది రాధ.

"నీమాటే నీకుగాని శాస్త్రులు చెబితే వినవు" అన్నాడు గోపాలం. అంతటితో ఆగక "చూడాల్సిందే," అని పట్టుబట్టాడు.

"అదిగో మరి" అని నవ్వుతూ చిరాకు ప్రదర్శించింది రాధ.

"ఏం చూస్తే?"

"చూద్దురుగానిగా."

"ఎప్పుడు?"

"గురువారం"

"ఇంకా మూడురోజులా, నే నూరుకోను."

"ఏం అయితే?. నేను చూస్తూనే ఉన్నానుగా మీ బదులు."

"వీల్లేదు. ఇవాళే చూడాలి."

"వీల్లేదు. గురువారమే చూడాలి."

"వల్లకాదు."

"అదిగో మరి."

కోపంతో గోపాలరావు చిలిపిగా నవ్వుతున్న రాధజడ పట్టుకోబోయాడు గాని ఎగిరి వంటింట్లోకి గంతేసింది రాధ.

## గోవిందరాజు శ్రీనివాసమూర్తి

మరో నిముషంలో మళ్లా వచ్చింది గదిలోకి.

"ఏం, కాఫీ తాగలేదేం?" అంటూ.

మండిపోయింది గోపాలానికి.

"ఎవరికి?" అన్నాడు.

"మీకే."

"ఎందుకు?"

"తాగేందుకు."

"నా కక్కరలేదు."

"అదిగో మరి."

"ఎవరిచ్చారు?"

"అమ్మ ఇచ్చింది."

"అయితే తాగను."

"ఎవరిమీద ఈ అలుక?"

"లోకంమీదా నామీద."

"అబ్బా."

లోపలికి వెళ్ళింది రాధ. ఆమె వెళ్ళటమే తడవుగా గటగట కాఫీ తాగబోతున్న అతడు తలుపవతలనుంచి ఏదో నవ్వు వినపడ్డట్టయి కాఫీ గొంతుకడ్డంపడింది.

"ఇందాక నే తెచ్చినప్పుడే తాగితే పోయేదిగా," అంటూ రాధ నవ్వుతున్నది తలుపవతలనుంచి.

"నే నేం తాగలేదు" పొలికేకపెట్టాడు గోపాలం.

* * *

పది నిముషాలతర్వాత.

"అంతేగాని నేను వాణ్ణి చూడకూడ దంటావ్" అన్నాడు గోపాలం దీనంగా.

"అబ్బ! అందులో దీక్షితులుగారికి కోపం ఎక్కువ" అంది రాధ వస్తున్న నవ్వును ఆపుకుంటూ.

"ఆయనకు మూడింతలు నా కోపం."

"తెలుస్తూనే ఉంది."

"అది సరేగాని, ఎలావుంటాడే?"

"ఏమో, అమ్మేమో మీపోలిక అంటుంది. నాన్నగారేమో నాపోలిక అంటారు."

"వాళ్ళ గొడవెందుకులే. నీ కెలా ఉన్నాడూ?"

"బాగానే ఉన్నాడు."

"అందుకే మండేది. వివరంగా చెప్పు."

"ఏముంది—మీకుమల్లే పెద్ద జుట్టు—చిన్న మూతి. బుల్లిగడ్డం. మీకుమల్లే బుగ్గనసొట్టలు—పెద్దకళ్ళు..."

"నీకుమల్లే"

"చాలెండి"

"హబ్బో"

రాధ చెయ్యిపట్టుకోబోయాడుగోపాలం. చటుక్కు తప్పుకుంది రాధ.

"అందుకే మండేది" అన్నాడుగోపాలం.

"చన్నీళ్ళతో తేవుంచాను" అయినా, మీకు ఇదివరకే రాస్తినిగదా—సరిగా భారపాలనాడే రమ్మని. మరి ముందే ఎందుకొచ్చారండీ."

"బుద్ధి గడ్డితిని" అన్నాడు గోపాలం విసుగ్గా.

"మా వారు గడ్డి తింటారోచ్చి."

"ఏడిశావ్."

"ఏమండీ గడ్డిరుచి ఎలా ఉంటుందండీ?"

గబుక్కున జడపుచ్చుకున్నాడు గోపాలం.

"అమ్మా" అని కెవ్వన కేకెయ్యబోయే


రాధ నోరు నొక్కాడు. ఉక్కిరిబిక్కిరయింది రాధ.

"ఉండండి, మరీను. అద్దంలోంచి కనబడతాం" ఛటుక్కున తప్పుకుని మాయమయింది రాధ.

"మొండి" అంటూ చిలచిల నవ్వుకున్నాడు గోపాలం.

* * *

సాయంత్రం అరయింది. బయట అరుగు మీదకూచున్న గోపాలరావుకు ఏంచేయాలో తోచడంలేదు. ప్రపంచమంతా ఎదురు తిరిగినట్టయింది. "మూడురోజులు ఆగడం అంటే మాటలా. పోనీ అభ్యాసమైనా లేదో ఇవాళే జరిపితే పోయేదిగా. దీక్షితులికి బుద్ధిలేదు. అసలు ఈమంత్రాలు చదివేవాళ్లకు బుర్రలు తక్కువ. లేక బుర్రలు తక్కువయినవాళ్ళే మంత్రాలు చదువుతారో! కోటిమానవుణ్ణి శాస్త్రాలతో ఇలాకుంగదీయటం న్యాయమేనా? పోనీ దీక్షితులికి బుద్ధిలేదు. ఒప్పుకుందాం. ఈ అమ్మాయిబుద్ధి ఎక్కడ ఏడిచినట్టు? పెంగు నేమో మూడువందల మైళ్ళ దూరంనుంచి కొడుకును చూద్దామని వచ్చాడు గదా! వాణ్ణి చూపి నేదీనిసొమ్మేం పోయింది. పైగా ప్రతి ఉత్తరంలోనూ ఊరించేది. "బాబు ఎంత నవ్వుతున్నాడో" అని ఓమాటూ "మెళ్ళో గొలుసును పట్టుకుని వదలడు చిన్నివాన్న." అని మరోమాటూ. అసలు దీన్నంచేసినా పాపంలేదు. ఈ అమ్మాయికి దీక్షితులుమాటే విలువెక్కువన్నమాట. కానీ నేనూ చూస్తాను. నాతిడాభా చూపిస్తా అసలు మాట్లాడను. కానీ...'



# ★ రాదే గోపాలం ★

గదిలో ఏదో రెపరెపలాడింది. క్షణంలో గదంతా మంచిగంధం గుమాయించింది. ఆరాముమీదినుంచి తొంగి చూశాడు గోపాలం. రాధ అద్దం ముందు నించుని బొట్టు పెట్టుకుంటున్నది.

“ఎవరు”

“ఇంకెవ్వరూ అడగలేదు.”

మరీ అటు తిరగటమే చూశాడో లేదు గోపాలం కాని గబుక్కున తిరిగి చూశాడు.

ఈమె తన భార్యేనా! మిలమిల మెరిసే కళ్లు మరీ జిగేల్ మంటున్నై. లేత పసుపు రంగు జార్జెట్ చీర వంటిమీదనుంచి జారి పడుతున్నది. ముద్దబంతి పూవులా తొణికిస లాడుతున్న రాధ తలలోనిమల్లెచెండు నేలకు ఏటవాలుగాచూసి “పడనా” అంటున్నది. అప్పుడు మల్లెచెండుని విలాసంగా పైకి తురిమిందిరాధ. ఎర్రటి పెద్దబొట్టు నల్లటి రెండు కళ్ళమధ్య నుదుటిమీద రత్నఖచిత సింహాసనంమీద రాణీగారి మెళ్ళోని వజ్రాలహారంలా మెరిసిపోతున్నది. సవిలాసంగా తనకేసి చూసిన రాధ చూపులో తన్మయుడైనాడు గోపాలం. ఆ కళ్ళను అంత చక్కగా అమర్చిన భగవంతుడి పనివాడితనం మెచ్చుకున్నాడు. ఆ క్షణాన తెలిసింది గోపాలానికి. ఇంతలో ఏదో ఛటుక్కున స్ఫురించి వెంటనే ముఖంలోకి కోపరేఖలు తెచ్చిపెట్టుకున్నాడు. ఈమెకు తనంటే ఖాతరు లేదు. ఈమెతో ఇహ జన్మలో మాటాడకూడదు. ఆ కోణంకేసి తిరిగి ముంగమూతి పెట్టాడు. ఈమెను ఏదో కొప్పడాలి. పసుపుపచ్చచీర కొట్టవచ్చినట్టు కనబడింది.

“ఈచీర ఎక్కడిది?” అన్నాడు ఆమెకేసి తిరక్కుండానే.

“ఒకబ్బాయి కొన్నారు” అన్నది.

రివ్వున వెనక్కు తిరిగాడు గోపాలం.

“ఎవడువాడు?”

“ఒక స్నేహితుడు.”

“ఏమిటీ, ఎవడువాడు? చెప్పు. తోక్క వాలికలు చేస్తాను.”

“చెప్పను.”

“చెప్పు త్వరగా, ఒక నిముషం టైము. ఊ—ఎవడు?”

“ఒకబ్బాయి రెండేళ్ళక్రితం కొన్నారు. నాకు ప్రేమగా ఇచ్చారు. ఆ అబ్బాయిని అంతకుక్రితం రెండునెల్లక్రితం పెళ్ళి చేసుకున్నాను.”

“హారా!”

“కలకత్తా?”

“నీవిట్లు మండిపడటం.

“అయిందా, అయిందా.”

ఏడుపుముఖం పెట్టాడు గోపాలం. ఇప్పుడేం చేయాలి? తప్పున గురుకొచ్చింది తను చచ్చినపని. పిల్లవాణ్ణిచూడాలి ఈ అమ్మాయేమో పల్లగాదరేటుంది. దీక్షితుల్ని ఏంచేసినా పాపంలేదు. పోనీ—చూదాం-గబగబ ముఖం కడుక్కున్నాడు. సిల్కుచొక్కా వేసి క్రాపు నీటుగాదువ్వుకున్నాడు. పౌడరూపాంటు వేశాడు. అద్దంలో మరోసాటు తలదువ్వుకుంటున్న సమయంలో రాధ కాఫీ తెచ్చిఇచ్చింది.

“అక్కరలేదు.” అంటూనే పుచ్చుకున్నాడు.

రాధ అక్కడనుంచి వెళ్ళబోతున్నది.

“ఇదిగో అమ్మాయ్, మాట”

“ఏమిటి?”

“కూచో చెబుతా.”

“పోలేదుపనుంది.”

“నాకూ నీతో పనుంది.”

“ఏమిటి?”

“ఆ ప్రశ్నే వద్దంది. కూచో చెబుతా.”
రాధ కూచుంది.

“చెప్పండిబాబూ, తొందరగా వెళ్లాలి. పిల్లవాడు ఏడుస్తాడు.”

“ఇంకా ఏడవందే ఏడుస్తాడంటావేమిటి.”

“ఏడ్చే టయిమయింది.”

“ఏడిశావ్.”

“పోనెండి.”

గోపాలం సెంటుతీసి చెవుల వెనకరాసుకుంటున్నాడు.

“అబ్బో” రాధ చిలిపిగా నవ్వింది.

“కూచో,” అన్నాడు గోపాలం సిగరెట్ వెలిగిస్తూ.

“సిగరెట్ కాల్చకపోతే ఏమో.”

“కాలిస్తే ఏమో.”

“మీతో మాట్లాడలేను బాబూ.”

“అందుకనీ, నేను చెప్పినట్టువిను. ఎవరూ లేకుండా చూసి వాణ్ణిఓమాటు ఇటుతీసుకురా. చూసింతర్వాత తీసుకెడుదువు గాని.”

“అమ్మపాపం అలా!”

“ఇంతేకదూ” ప్రతిమాలే ధోరణిలో అడిగాడు గోపాలం.

“పోండీ, మీరు మరీ, చూడకూడదంటుంటే.”

ఛుర్రుమంది గోపాలానికి. మూడోకన్ను ఉంటే అది తెరిచి ఈమెను భస్మీపటలం చేయాలన్నంత కోపం వచ్చింది. కాని తమాయించుకున్నాడు.

“అమ్మాయ్ సావకాశంగా విను. అల్లో నా చరిత్ర కొంచెం చెప్పుకోనీ” అంటూ కొంచెం దగరగా జరిగి మొదలెటాడు.

“రెండేళ్ళక్రితం నేనుఒంటిగాణ్ణి. రైలు ప్రయాణంచేసేప్పుడు ఒకటికెట్ కొనుక్కునే వాణ్ణి. సినిమాకువెళ్ళినా అంతే. తర్వాత ఒక రోజు ఏమయింది! ఒకమ్మాయిని చూడటం తటస్థించి ఆమె నాభార్యగా మారింది. ఆ అమ్మాయికి భర్తఅంటే పూర్వం గౌరవం నగ్గరా ఉండేవి. ప్రస్తుతం ఖాతరు చేయటం లేదని కొన్ని సంఘటనల వలన తెలియుచున్నది. మరీ పొద్దుణ్ణుంచి. ఆ భర్త ఎంత బాధపడుతున్నాడో ఆమె అర్థం చేసుకుంటే ధన్యుడే.”

“వస్తాను,” అంటూ నవ్వుతూ లేచింది రాధ.


గోపాలం పెద్దగా కేకయ్యబోయి ఎందుకో ఊరుకున్నాడు. కోపమంతా దీక్షితులు మీదికి మళ్ళి తిరిగింది.

“అసలీ దీక్షితుల్ని ఏంచేసినా పాపం లేదు. ఏం చేద్దామంటావ్.” అన్నాడు.

రాధ కిలకిలమన్నది.

“అహా, అసలు ఏంచేద్దామంటావ్ అని” రాని మాట్లాడలేదు.

(62-వ పేజీ చూడండి)



అనేక సంవత్సరముల అనుభవముతో నవీన పద్ధతులలో మాచే తయారుచేయబడిన యినుపపెట్టెలు, ఉక్కు బీరువాలు, క్యాష్ బాక్సులు, మరియు ఆఫీసు రాకులు సరసమైన ధరలకు సకాలములో తయారుచేసి యివ్వగలము.

ఆంధ్రదేశపు ఈ పరిశ్రమను ప్రోత్సహించండి.

ఆంధ్ర సేఫ్ కంపెని,

షోరూము: సరస్వతీటాకీస్ రోడ్, విజయవాడ-1.

వర్కుషాపు: మునిసిపల్ ఆఫీసురోడ్, విజయవాడ-1.

బ్రాంచి: ప్రకాశంరోడ్ - విజయవాడ-2.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యపట్టణములలో సేల్సుఏజంటు కావలెను. వివరములకు వ్రాయండి

# ★ రాధేగోపాలం ★

(26-వ పేజీ తరువాయి)

"ఆయనకు పిలక వున్నదా?" అన్నాడు.

"ఉంది" అన్నది రాధ పెదగా నవ్వుతూ.

"కానీ. అది ఊడగొడితేనో" అన్నాడు గోపాలం మొహం అమాయకంగా పెట్టి.

రాధ నవ్వాపుకోలేకపోయింది.

"ఫోండి" అంటూ పమిటచెంగు నోటికడ్డంపెట్టుకుని భర్తకేసి విలాసంగా చూసి లోపలకు వెళ్లింది.

కుర్చీలో కూలబడ్డాడు గోపాలం.

* * *

రాత్రి భోజనాలదగ్గర మామగారు "శాస్త్రులుగారు ఫరవాలేదు అంటున్నారోయ్. నాకూ అలానే అనిపించింది. ఏమంటే నువ్వూ అబ్బాయినిచూస్తే నాకూ ఫరవాలేదనే ఉంటుంది. మీ అత్తగారేమో కూతురి ముఖం చూడంది ఎలా అంటున్నదిగాని ఆమెమాట నేనంత పట్టించుకోననుకో" అన్నారు. ఆమాట విని కొరకొర చూసిన అత్తగారి చూపు అంత పట్టించుకోకుండా.

గోపాలం తలవంచుకుని భోంచేస్తున్నాడు. మాటాడటంలేదు. రెండుగజాల దూరంలో దీపపుకాంతిలో రాధ కాలిమట్టెలు మెరుస్తున్నాయ్. తెల్లటి జరీఅంచు నేతచీర చివరన కొంచెం తడిసి కాళ్ళకు అంటుకున్నది. జరీఅంచు మరీ మెరిసిపోతున్నది తెల్లటి తడిసిన పాదంమీద. ఓరోజు రాధ ఈమట్టెలు తీసేసినప్పుడు ఆమెతో మాట్లాడలేదు ఆరోజల్లా. అది గుర్తొచ్చి సన్నగా నవ్వుకున్నాడు. తలపైకెత్తేప్పటికి రాధ తనవంకే చూస్తున్నది. పల్లెటూరి అమాయకత్వం ప్రదర్శించి పెద్దబొట్టుతో స్వచ్ఛమైన నవ్వుతో మొదటిసారిగా తన ఎదురుగా నిల్చిన రాధ ఆమె ఎదురుగుండా లేకపోయినా ఆమె రూపు కళ్ళకుకట్టుతూనే ఉంటుంది గోపాలానికి. పచ్చటి కిరసిన్‌దీపపు కాంతి కిందినుంచి పైకి ప్రసారితమై ఆమె ముక్కుమీద నీడ కళ్ళమీదపడి తమాషాగా మెరుస్తూ నల్లటి కాటుక వెనుక నిర్భయంగా చిలిపిగా ఆడుకుంటున్న ఆ రెండు పెద్దకళ్లనూ చూశాడు. 'నీ కళ్ళు మెరుస్తయ్ సుమా' అని ఆమెతో ఎప్పుడూ అనలేదు. జిగేల్‌మని మెరపుతీగలా మెరిసే కళ్ళను మెరుస్తయి అని చెప్పేందుకు అవసరం కనబడలేదు అతడికి. "బాబువి పెద్దకళ్ళు" అని ఆమె రాసినప్పుడు కుమార్రుడు ఆమె పోలికే అయుంటాడన్న ఆనందంలో మనస్సు పరవళ్లు తొక్కింది. రెండేళ్ళుగా ఏ మూర్తినైతే ఆరాధిస్తున్నాడో ఆ మూర్తిలో జనితమైన తన అంశను చూడాలనే కుతూహలం మరీ ఇనుమడించింది అతనికి. తలవంచుకుని మెల్లిగా భోంచేస్తున్నాడు. ఓనిముషంపాటు నిశ్శబ్దంగా ఉన్న మామగారు మళ్లీ అందుకున్నారు.

"నేనూ చెప్పిచూశాను గాని దీక్షితులుగారు భారసాలనాడే చూడాలంటున్నారోయ్. ఇవాళ ఎంతమాత్రం కూడదుట."

దీక్షితులు పేరు వినేప్పటికి తేళ్లు జెర్రులు పాకినట్టయింది గోపాలానికి. ఇహ అన్నం సయించలేదు.

"ఇవాళ తారీకెంత?" అన్నాడు మెల్లిగా.

ఈ ప్రశ్న అసందర్భంగా తోచింది మామగారికి.

"పదిహేడు." అన్నారు.

"తెల్లారితే......" అని ఊరుకున్నాడు గోపాలం.

మామగారు పసిగట్టినట్టున్నారు.

"ఇంకెంత లేవోయ్. రెండు రోజులు. తెల్లారితే పద్దెనిమిది. పంధొమ్మిది, ఇరవై." అంతేగా, అన్నారు.

పెదవి విరిచినట్టు మామగారి వంక చూశాడు గోపాలం.

నిజానికి అతడు తారీకు అడిగింది రోజులు లెక్కపెట్టుకునేందుకు కాదు. ఆవాళ తారీకెంతో కనుక్కుని మర్రోజు తెల్లారగట్టే దీక్షితులు అంటు తేల్చి ఆ తారీకూ, టైమూ డైరీలో రాసుకుందామని. మీ భావ గ్రహించానన్నట్టు రాధ నవ్వింది.

ఏడుస్తూ లేచివెళ్ళి చెయ్యి కడుక్కుని గదిలో పక్కమీద మేనువాల్చాడు రావు.

అరగంటలో గదిలోకి వచ్చింది రాధ.

"ఏం, అంత తొందరగా వచ్చావేం." అన్నాడు ఆమె కేసి తిరగకుండా.

"బాబు ఏడుస్తుంటేనూ".

"ఊహూ" అంటూ సాగదీశాడు. అని అంతటితో ఊరుకోలేదు.

"వాణ్ణి చూపిస్తావా లేదా! ఆఖరు మాట అడుగుతున్నాను." అన్నాడు.

"చూపించను," అని ఖచ్చితంగా చెప్పేసింది. దాంతోటి అటుకేసి తిరిగి పడుకున్నాడు.

"వస్తా" అంది రాధ.

రివ్వున ఇటుకేసి తిరిగాడు రావు.

"ఎక్కడికి?"

"బా ఏడుస్తున్నాడు."

"నేనూ అంతే."

"వాడు పసివాడు."

"నేనో"

"మీరిక్కడే పడుకోండి. నేను ఆగదిలో బాబు దగ్గర."

ఛరుళ్ళున చరిచినట్టయింది గోపాలానికి.

"నేనుపోయి వీధి అరుగుమీద పడుకుంటాను" అన్నాడు.

"అలాగే, కాని అంతకన్న ఎదురు గుడి


ప్రమాద రక్షణకు
ప్రశస్తమైనది
భీమా

ఎప్పుడే ప్రమాదం వచ్చేది, ఏ క్షణం ఎలా ఉండేదీ తెలియని ఈ దినాల్లో

* అగ్ని * మోటార్‌కారు * కార్మిక నష్టపరిహారం

* నౌక * ఫయిడిలిటి గ్యారంటీ మొదలైన భీమాలకు

మా తో సం ప్ర ది oచ oడి;

యునైటెడ్ ఇండియా ఫైర్ అండ్
జనరల్ ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్,

"బాంబే లైఫ్ బిల్డింగ్స్." 9, బ్రాడ్వే, మద్రాసు-1.

Telephone : 4241. Telegrams : "UNIGEN"

బ్రాంచీలు : బొంబాయి - కలకత్తా - కొలంబో - సింగపూరు విజయవాడ.
న్యూఢిల్లీ - పాట్నా - బెంగుళూరు - కోయంబత్తూరు - జాకార్తా.

## మేలుకొలుపు

(42 వ పేజీ తరువాయి)

మీలాంటివారు ముందుగా పెద్ద పెద్ద మొత్తాలువేస్తే మిగిలినవారూ పెద్ద పెద్ద మొత్తాలు వెయ్యడానికి వెనుకాడరు. మళ్ళీ మీ దర్శనం రెండు మూడు రోజుల్లో చేసుకుంటాం. తప్పక మీరు కాదనగూడదు...' అంటూ వెళ్లిపోయారు.

సూరయ్యతాత వాళ్లు వెళ్లిపోగానే తలుపు భడాలున మూసేసి, గట్టిగా గెడి బిగించేసి, 'అలాగే... తప్పకుండా రండి పుచ్చుకుందురుగాని...' అని ఇనప్పెట్టె ఉన్న గది లోకి విసురుగా వెళ్లిపోయాడు.

ఇదంతా ధర్మమూర్తి చూస్తూనే ఉన్నాడు. వాడికి సుందరమ్మగారి కొడుకు, ఆవిడ కూతురు కమల కనిపించారు. దీనితో వాడికి వాళ్ళ తాతయ్యమీద బలే కోపం వచ్చేసింది. కాని ఏమి చెయ్యగలడు పాపం! 'ఛీ. ఇక తాతయ్యదగ్గరకు వెళ్ళగూడదు.' అనుకొని, తన గదిలో పడుకోడానికి వెళ్ళిపోబోయాడు.

అప్పుడే సూరయ్యతాత, 'ఒరే మూర్తీ...ఇటురారా ... నువ్వు లేకపోతే నాకేం తోచడం లేదు.' అన్నాడు.

ధర్మమూర్తికి కోపం తగ్గలేదు. పాపం వాళ్ల తాత అంతిదిగా పిలిచినా వాడు ఉలకలేదు పలకలేదు.

సూరయ్యతాత మనమణ్ని మళ్ళీ పిల్చాడు. 'ఒరేయ్ నువ్వింఁదాక భలే సలహా చెప్పావురా...ఇలారా ...నీకు మంచి బహుమతీ ఇస్తాను... సమయానికి అలాంటి ఆలోచనలు తట్టాలిరా...' అన్నాడు.

ధర్మమూర్తి ఏమి ఆలోచించాడో కాని, ఈసారి వాడు వాళ్ళ తాతదగ్గరకు వెళ్ళకుండా ఉండలేకపోయాడు. వాళ్ళ తాతవైపు పరీక్షగా చూస్తూ, 'ఏమిస్తావేమిటి?' అన్నాడు.

'నీకు ఏమికావలిస్తే అదేరా...' అన్నాడు తాత.

'ఉత్తిది...' అన్నాడు మూర్తి. 'నువ్వు ఇవ్వవు తాతా...నాకు తెలుసు' అన్నట్లు ఆ మాట అన్నాడు.

వెంటనే సూరయ్యతాత, 'నీ వడిగింది నేనెప్పుడు కాదన్నారా...' అన్నాడు. 'తప్పకుండా ఇస్తా' అన్నట్లు ఆ మాటలు పలికాడు.

'అయితే నేనే మడిగినా ఇస్తావా...' అన్నాడు ధర్మమూర్తి.

'ఆ...' అన్నాడు తాత.

ఇక ధర్మమూర్తి క్షణం ఆగలేదు. గట్టిగా 'అయితే నాకు పదివేలియ్యి' అన్నాడు కళ్ళు పెద్దవిచేసుకొని.

ఈమాటవినగానే తాత నిర్ఘాంతపోయాడు. అయినా మెల్లిగా, 'నీకెందుకురా...పదివేలు. నువ్వేం చేసుకుంటావ్...' అన్నాడు.

ధర్మమూర్తి సూటిగా, 'నేను కాలేజీ కట్టేందుకు ఆ డబ్బు చందాగా ఇచ్చేస్తా...' అన్నాడు.

మనమడిలా మాట్లాడగానే సూరయ్యతాత సిగ్గుపడిపోయాడు. వాడికున్న పాటి బుద్ధినా తనకు లేకపోయిందని ఎంతో పరితపించాడు. మనమణ్ని దగ్గరగా తీసుకొని, 'నిజంగా నన్నీరోజున నువ్వు మేలుకొలిపావురా...నీ పేరుతో రేపే చందా కట్టేస్తా. నీమాట నేనెప్పుడూ కాదనలేదుగా...' అన్నాడు.

ఆ సమయంలో ధర్మమూర్తికి కలిగిన సంతోషం ఇంతింతనలేం. 'నాపేరున వద్దు తాతా...నేను చిన్నవాణ్ణిగా...నీ పేరుతోనే కట్టు...' అన్నాడు.

ఈ మాట వినగానే సూరన్న తాత ఎంత సంతోషించాడో చెప్పలేం...మనమడి నుదుటిమీద ముద్దు పెట్టుకొని, 'ఎంత తెలివైన వాడివిరా నువ్వు...' అన్నాడు.

---

గోడ విశాలంగా ఉంటుంది. దానిమీద పక్క వేయించవా," అంది రాధ నవ్వుతూ.

గబుక్కున దుప్పటి ముసుగెట్టాడు గోపాలం.

"అమ్మయోవ్. పిల్లవాడు జాగ్రత్త," అని లోపలనుంచి కంఠం వినబడటంతో రాధ సిగ్గుపడిపోయి లోపలకెళ్లిపోయింది.

* * *


ఆరోజు అర్ధరాత్రి రావు గదిలో పసిపిల వాడు కెవ్వున ఏడవటంతో ఇవతలగదిలో పడుకున్న మామగారు ఉలిక్కిపడి లేచారు. అత్తగారూ ఉలిక్కిపడి లేచి సంగతి గ్రహించి "అయ్యో, అయ్యో" అంది.

"మాట్లాడక పడుకో" అని మందలించారు మామగారు...

పొద్దులే ముఖం కడుక్కొని విలాసంగా తువాలు భుజంమీద వేసుకుని ఇవతలకొస్తున్న గోపాలరావుని చూసి మామగారు

"అసాధ్యుడివోయ్," అన్నారు.

కొంటెగా నవ్వాడు గోపాలరావు. ★



బ్రాంచి: విజయవాడ.